www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 మార్చి 2024
5
వైఎస్ఆర్

రేపు వైద్యుల సమావేశం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

వైద్యవిధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు రీజనల్ అకాడమిక్ కాన్ఫరెన్స్ జోన్-111 సమావేశం ఈ నెల 3న నిర్వహించనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ప్రొద్దుటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మహేష్, డాక్టర్ హరిష్‌కుమార్ తెలిపారు. స్థానిక ఐఎంఎ హాలులో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానికంగా ఉన్న డాక్టర్ త్యాగరాజరెడ్డి కళ్యాణమండపంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎపిఎంఎస్ఐడిసి చైర్మన్ డాక్టర్ బి.చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిదర్‌తోపాటు 300 మంది వైద్యులు వైద్య కళాశాలలోని యువ వైద్యులు హాజరవుతారన్నారు.

పెండింగ్ స్థానాలపై ఉత్కంఠ!

- టిడిపి టికెట్ ఆశావహుల్లో ఆందోళన
- నాలుగు స్థానాల్లో ఎనలేని ఉత్కంఠ
- సర్వేల ఆధారంగానే ఎంపిక

జిల్లాలోని పెండింగ్ స్థానాలను ఆశిస్తున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇటీవల టిడిపి, జనసేన ఉమ్మడి తొలి జాబితాలో ఉమ్మడి కడప జిల్లాలోని నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. జిల్లాలోని మిగిలిన ఆరు అసెంబ్లీ టికెట్లు ఆశిస్తున్న ఆశావహులకు జనసేన, బిజెపి గుబులు పట్టుకుంది. వీటికి ఏయే టికెట్లను కేటాయిస్తారో, ఎక్కడ అవకాశం కోల్పోవాల్సి వస్తుందోననే ఆందోళన నెలకొంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

టిడిపి, జనసేన ఉమ్మడి తొలిజాబితా ప్రకటన ఆశావహుల్లో గుబులు రేపింది. ఉమ్మడి కడప జిల్లాలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, బద్వేల్, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలు ఉన్నాయి. తొలి విడత కింద కడప, మైదుకూరు, పులివెందుల, రాయచోటి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో ఒకరు సీనియర్, ముగ్గురు తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. మిగిలిన ఆరు నియోజకవర్గాలకు చెందిన ఆశావహుల్లో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. కమలాపురం, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో టిడిపి అధిష్టానం సర్వేలపై ఆధారపడి ఎంపిక చేస్తోంది. రిజర్వుడు నియోజకవర్గాలైన బద్వేల్‌లో మాజీ ఐఆర్ఎస్ అధికారి రోశయ్య, రైల్వేకోడూరులో ఎవరనేది రేఖ పేర్లను సూచనప్రాయంగా పరిశీలించింది. తొలిజాబితాలో వీరి పేర్లను ఎంపిక చేయక పోవడంతో నిస్తేజం నెలకొంది. వీటిల్లో ఏదైనా స్థానాన్ని జనసేన, బిజెపికి కేటాయిస్తారేమోనని ఆందోళన నెలకొంది. అనరిజర్వుడు స్థానాలైన జమ్మలమడుగు, రాజంపేటను పొత్తు ధర్మంలో భాగంగా బిజెపి, జనసేన కోరే అవకాశాలున్నాయి. ఇందుకు అనుగుణంగానే ఆయా పార్టీలకు చెందిన ఆశ్యర్థులు ప్రచారంలో ఉన్న నాయకులు రాజధానిలో తిష్ట వేసి టికెట్ల కోసం పైరవీలు చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు ప్రచారం నడుస్తోంది. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో రాజంపేట టిడిపి టికెట్ కోసం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయులు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా నరహరి ఎన్నికల ప్రచారం మొదలుకుని సామాజిక సేవా కార్యక్రమాలను పోటా పోటీగా నిర్వహిస్తున్నారు. రాజంపేట టికెట్‌ను జనసేనకు కేటాయిస్తే పరిస్థితేమిటనే ఆందోళన కేడర్‌లో నెలకొంది. జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తనదైన శైలిలో పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజల్లోకి చొచ్చుకునిపోయారు. ఇటువంటి సమయంలో బిజెపితో పొత్తు పేరుతో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డికి కేటాయించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. ఇదే జరిగితే తమ పరిస్థితేమిటనే ఆందోళన నెలకొంది. కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి టికెట్ రేసులో ముందంజలో ఉన్నారు. ఇటీవల టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి టికెట్ ఆశిస్తుండడం ఉత్కంఠను కలిగిస్తోంది. ప్రొద్దుటూరు టికెట్ కోసం నలుగురు ఆశావహులు బరిలో నిలిచారు. వీరిలో ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలు వరద రాజులురెడ్డి, మల్లెల లింగారెడ్డి, కొత్తగా ఇద్దరు అభ్యర్థులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సి.ఎం సురేష్‌నాయుడు టికెట్‌ను ఆశిస్తున్నారు. వీరిలో ప్రవీణ్‌కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పర్యటన సమయంలో ప్రకటన చేయడం దగ్గర నుంచి తాజాగా పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి మద్దతు ఉన్న కారణంగా టికెట్ లభించే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ టిడిపి అధిష్టానం నిర్వహిస్తున్న సర్వేలు కీలకమని తెలుస్తోంది. సర్వేలు ఎవరి వైపు మొగ్గు చూపుతాయో, అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో, ఎవరికి టికెట్ లభిస్తుందో వేచిచూడాల్సి ఉంది.

సతీష్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

వైసిపి గూటికి సతీష్‌రెడ్డి

- సిఎం సమక్షంలో చేరిక

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వేంపల్లి జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, వైసిపి రీజినల్ కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబుతో కలిసి విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసమైన తాడేపల్లికి చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైసిపి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సతీష్‌రెడ్డి వ్యవహార శైలిపై టిడిపి అధిష్టానం అనుమానం పెంచుకుని ఏడాదిపాటు దూరంగా ఉంచి అవమానించింది. ఆయన మనస్తాపానికి గురై ఏడాది నుంచి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో ఇరుపార్టీలకు సతీష్‌రెడ్డి గుర్తుకురావడంతో రాజకీయాలకు తెరలేచింది. ముఖ్యమంత్రి జగన్ వ్యూహాత్మకంగా సతీష్‌రెడ్డి దగ్గరికి ఇద్దరు నాయకులను పంపించి పార్టీలోకి ఆహ్వానించడం, దీనికి పోటీగా టిడిపి ఇద్దరు సీనియర్ నాయకులను పంపించి ఆహ్వానించడం తెలిసిందే. పోటాపోటీ రాజకీయాల కారణంగా సతీష్‌రెడ్డి కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తల అభీష్టాన్ని తెలుసుకుని వైసిపిలో చేరినట్లు తెలుస్తోంది.

బాధిత కుటుంబానికి సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని గుంతచియ్యపాడు గ్రామానికి చెందిన మేటుపల్లి రాధమ్మకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 1.20 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి పంపిణీ చేశారు. రాధమ్మ శస్త్ర చికిత్సకు డబ్బులు అవసరం కాగా సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన చెక్కును ఎమ్మెల్యే ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ నాగిరెడ్డి, కాత్యాయని కన్స్ట్రక్షన్ ఎండి పివి రమణారెడ్డి (పివిఆర్) చియ్యపాడు -2 ఎంపిటిసి సుబ్బరామిరెడ్డి, చియ్యపాడు సర్పంచ్ శివప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- వేంపల్లె

అవగాహన కల్పిస్తున్న ఫైనాన్సియల్ లిటరసీ సభ్యులు

సైబర్ నేరాలతో ప్రతి ఒక్కరూ మోసాలకు గురవుతున్నారని, విద్యార్థులు వాటిపై అవగాహన కల్గి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1,2 ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ సహకారంతో సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాల సంఖ్య పెరిగి పోయిందని చెప్పారు. నిత్య జీవితంలో జరిగే విపత్తులను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అనేది ప్రతి విద్యార్థికీ అవసరమని చెప్పారు. వాటిని మోసాలకు ఉపయోగించరాదని చెప్పారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ వారు అవగాహన కల్పించడం సంతోషకరమని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, బాబు, సురేంద్ర, డాక్టర్ మల్లేశ్వరమ్మ, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, చరిత్ర శాఖ విభాగ అధిపతి బాలకొండ గంగాధర్, తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ నాగరాజు

పల్స్ పోలియోను జయప్రదం చేయండి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ఈ నెల 3న నిర్వహించబోయే జాతీయ పల్స్ పోలియో జయప్రదం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.నాగరాజు కోరారు. శుక్రవారం ఆయన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాలలోపు పిల్లలు 2,28,131 ఉన్నారని పేర్కొన్నారు. వీరికి పోలియో చుక్కలు వేయడానికి 2,029 పోలియో బూత్‌లు, 51 మొబైల్ టీమ్స్, 23 ట్రాన్స్ విట్ పాయింట్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. 8264 వాక్సినేటర్స్, 203 రూట్ సూపర్‌వైజర్ ద్వారా సర్వం సిద్ధం చేశామని చెప్పారు. దేశంలో పోలియో వ్యాధి లేనప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో పోలియో కేసులు ఉండుటవల్ల మన పిల్లల కోసం ముందు జాగ్రత్తగా మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలో 2006 తర్వాత పోలియో కేసులు నమోదు కాలేదన్నారు. వలసలు వచ్చినవారు, భవన నిర్మాణ ప్రదేశాలు, ఇటుకల బట్టీల దగ్గర, అడవుల వద్ద ఉండే వారిని గుర్తించి చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. పోలియో చుక్కలు బూతుల్లో వేసుకోకుండా ఉన్నవారికి ఇంటి వద్దకు ఎఎన్ఎంలు వేస్తారని తెలిపారు. పట్టణంలోని మురికివాడలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి 100 శాతం మందికి పోలియో చుక్కలు వేయుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జిల్లా టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేశ్వరకుమార్ మాట్లాడుతూ 0-5 సంవత్సరం లోపు పిల్లల తల్లి తండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు. పోలియో చుక్కల పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శశిభూషన్ రెడ్డి, డాక్టర్ రవి బాబు, డాక్టర్ రమేష్, డాక్టర్ సునీత, మాస్ మీడియా అధికారిని భారతి, ఉప మాస్ మీడియా అధికారిని రమణమ్మ, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి మునిరెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి రాధాకష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సాధారణ ఎన్నికల సన్నద్ధత ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్‌తోపాటు జెసి గణేష్‌కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ తొలగింపులు, ఎపిక్ కార్డుల ముద్రణ, పంపిణీ స్థితి, శిక్షణ కార్యక్రమాలు, ఫిర్యాదులు, ప్రతికూల వార్తలు, డిఇఎంపి, జిల్లా కంట్రోల్ రూమ్/సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, తదితర అంశాలపై తదితర అంశాలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఓటరు చేర్పులు, మార్పులకు, తొలగింపులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటినీ దాదాపు పరిష్కరించామన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక వసతులు కల్పనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విధులు నిర్వర్తించే జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

పులివెందుల టౌన్ : అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేశామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పెద్ద కొండప్ప కాలనీ సచివాలయంలో కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు ఒక్కొక్కరికి ప్రతినెల రూ. 3000 పెన్షన్ అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా ,వార్డు కౌన్సిలర్ భార్గవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమ దిశగా

ఎన్నికల మేనిఫెస్టోలు ఉండాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

రైతుల సంక్షేమ దిశగా ఎన్నికల మేనిఫెస్టోలు ఉండాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'రైతుల సంక్షేమం ఎన్నికల మేనిఫెస్టోలు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం రైతు సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో రైతాంగానికి లబ్ధి చేకూర్చే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలు ఉండాలని తెలిపారు. గతంలో టిడిపి, వైసిపి తమ ఎన్నికల మేనిఫెస్టోలో సాగునీటి ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తామని, రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీలు వర్షం కురిపించాయని చెప్పారు. పాలకులు వాటిని విస్మరించారని తెలిపారు. రాయలసీమ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ ప్రాజెక్టులకు నిధులు లేక దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమ దిశగా పాలకులు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉండడం లేదని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను మాత్రమే బట్టను నొక్కి రైతులను మభ్యపెడుతున్నారని చెప్పారు. రైతులకు శాశ్వతమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి, పంట కాలవలు పూర్తి చేయాలని ఆ రకంగా రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ శివారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, రైతు సేవా సమితి అధ్యక్షులు రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర కార్యదర్శి రామ్మోహన్, సిఐటియు నగర అధ్యక్షులు చంద్ర రెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేష్, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్, రైతు సంఘం నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చిన్న సిద్దయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కడప : పరీక్ష కేంద్రంలోకి పరుగులు తీస్తున్న విద్యార్థులు, నోటీసు బోర్డులో రూములు చెక్ చేసుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం 68 సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షల ప్రారంభం మొదటి రోజు కావడంతో ఒక నిమిషయం ఆలస్యమైన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సెంటర్లలోని అనుమతించారు. మున్ముందు నిర్వహించే పరీక్షలకు ఉదయం 8.45 గంటలకే సెంటర్ లోపల ఉండాలని అధికారులు విద్యార్థులకు సూచించారు. హాల్ టికెట్స్‌ను క్షుణంగా పరిశీలించారు. పోలీసులు విద్యార్థులు ఎలాంటి పరికరాలు లోనికి తీసుకువెళ్లకుండా తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మొదటి రోజు పరీక్ష కావడంతో పెద్దఎత్తున సెంటర్ల వద్దకు చేరుకున్నారు. మొదటి రోజు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ లాంగ్వేజ్ పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి డీబార్లు నమోదు కాలేదు. జనరల్ అభ్యర్థులు 15,696 మంది హాజరు కావాల్సి ఉండగా 15,135 మంది హాజరయ్యారు, 561 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 1,346 మంది హాజరు కావాల్సి ఉండగా 1,263 మంది హాజరయ్యారు, 83 మంది గైర్హాజరయ్యారు. జనరల్, ఒకేషనల్ కలిపి 17,042 మంది హాజరు కావాల్సి ఉండగా 16,398 మంది హాజరయ్యారు. 644 మంది గైర్హాజరయ్యారు.

పులివెందుల రూరల్ : పట్టణంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైఎస్ విఆర్ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నారాయణ కళాశాల, శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించగా ఇందులో మొత్తం విద్యార్థులు 1097మంది కాగా అందులో 28 మంది గైర్హాజరయ్యారు. చీఫ్ గణేశ్, లీలాధర్‌రెడ్డి, రవికుమార్, స్వర్ణలత, డిఒలుగా జ్యోతి, సుధాకర్‌రెడ్డి, త్రివేణి, విజయలక్ష్మి వ్యవహరించారు. విద్యార్థులు మాస్ కాపింగ్ కొట్టకుండా సిసి కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. **ముద్దనూరు :** స్థానిక శ్రీ వివేక వర్ధిని ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రంలో ముద్దనూరు, తాళ్లప్రొద్దుటూరు, కొండాపురం, ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల కళాశాల విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 140 మంది విద్యార్థులకుగాను 11 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కోటేశ్వర రావు తెలిపారు.

కడప పాతబస్టాండ్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్

విజయనగరం జిల్లాలో ఉన్న మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రయివేట మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాత బస్టాండ్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సిఐటియు నాయకులపై కక్ష కట్టి కార్మికులను తొలగించడం దుర్మార్గమన్నారు. ఇచ్చే వేతనాలు ఏ మాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో దాదాపు 370 మంది కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రయివేట్ మెడికల్ కళాశాల యాజమాన్యం బయటివారు ఉండడం సరైంది కాదని హుకుం జారీ చేయడానికి ఖండిస్తున్నామన్నారు. లేబర్ చట్టం ప్రకారం ప్రతి యూనియన్‌లో బయటివారు 40 శాతం ఉండవచ్చని స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. మహిళలు టాయిలెట్స్‌కి వెళ్లి వస్తే కాళ్లపై నీళ్లు పడితే దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు. 1948 యాక్టివ్ ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని చెప్పారు. కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాలు అన్నిటికి కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు దస్తగిరి రెడ్డి, అన్వేష్, గోపాలకృష్ణ, చిన్న సిద్దయ్య, రామచంద్రారెడ్డి, సిఐటియు నాయకులు ఉదయ్, మల్లయ్య, మల్లి, శివాజీ, ఆటో నాయకులు నరేష్, అంజి, రాజేష్, మల్లి, హమాలీ బాష పాల్గొన్నారు.

యువత రక్తదానానికి ముందుకు రావాలి

ఖాజీపేట : రక్తదానానికి యువత ముందుకు రావాలని సాహిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో శ్రీ వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాహిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రక్తదానం వల్ల ఆపద సమయంలో ఉన్న వారిని ఆదుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించి తీరుతాం

జమ్మలమడుగు రూరల్ : ఎస్‌సి వర్గీకరణ సాధించితీరుతామని ఎంఆర్‌పిఎస్, ఎంఇఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఆర్‌పిఎస్, ఎంఇఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయమైన మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష ఎస్ట్సీసివర్గీకరణ లక్ష్య సాధన కోసం ఎంతోమంది తమ ప్రాణాలను సైతం అర్పించారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై. చిన్నయ్య, ఎంఇఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కె.కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షులు కె. బాల ఓబయ్య, ఎంఎస్‌పి జిల్లా నాయకులు సుబ్బ గాళ్ళ నరసింహులు, బొంతల ఓబులేసు, వై. చంద్రకుమార్, మైలవరం మండలం అధ్యక్షులు బొంతల నాగన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సి.రవికుమార్ పాల్గొన్నారు.

పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకూడదు

ప్రజాశక్తి - కడప

మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్

పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదనే ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం బహిరంగ సభ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి 'జగనన్న విద్యా దీవెన' పూర్తి రీ యింబర్స్ మెంట్ లబ్ధి మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశారు. కలెక్టరేట్ విసి హాలు నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతోపాటు రాష్ట్ర పిఆర్ శాఖ సలహాదారు నాగార్జునరెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 44,876 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన" లబ్ధి మొత్తం రూ. 34,52,64,997ల మెగా చెక్కును విద్యార్థులు, వారి తల్లులకు. కలెక్టర్ గౌరవ అతిథులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, ఎస్‌సి, మైనార్టీ కార్పొరేషన్ల ఇడిలు డాక్టర్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ వి. బ్రహ్మయ్య, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బిసి, ఎసి, ఎస్‌టి సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫైషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

జాతీయ అవార్డుకు సత్తార్ ఫైజి ఎంపిక

కడప అర్బన్ : జాతీయ స్థాయి అల్లామ ఇక్బాల్ అవార్డు 2024 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ కడపకు చెందిన ప్రముఖ బహుబాష కవి రచయిత సత్తార్ ఫైజి గజల్ పుస్తక నషీద్‌కు ఎంపిక చేశారు. సత్తార్ ఫైజి 40 ఏళ్ల నుంచి ఉర్దూ విద్య సాహితీ సంస్కృతి నాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవిత సాఫల్య అవార్డు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. నిస్వార్థ సేవకు గుర్తింపు గౌరవం లభించింది. ప్రస్తుతం వారు సికె దిన్నె మండలం మూలవంక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో ఉర్దూ పండితుడుగా పని చేస్తున్నారు. తనకు ఎంపిక చేసినందుకు సంస్థ స్థాపకుడు ఉర్దూ పరిశోధకుడు అన్వర్ హాది, ఎంపిక కమిటీ కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీహరికోటను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - కడప

పరిశ్రమల సందర్శనలో భాగంగా శుక్రవారం కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు, అధ్యాపక బృందం శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన నైపుణ్యానికి సంబంధించిన అంశాలను అధ్యాపకుల బృందం సభ్యులైన టి.మనోహర్ రెడ్డి, ఎస్. హెచ్. సంపత్ కుమార్ రాజు, కె.రేణుకా దేవి, ఎం. సుభాని, ఎం. గోవర్ధన్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ పర్యటనలో వైజ్ఞానిక అంశాలపై దృష్టి సారించాలని, ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని డాక్టర్ జి. రవీంద్రనాథ్ ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర బృందం వారందరికీ అభినందనలు తెలియజేశారు.

శ్రీహరికోట సందర్శనలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

ఎఒకు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

రాణి కాలువను కాపాడాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మోరగుడిలోని శ్రీరాముల పేట వద్ద ఉన్న (రంగునీళ్ల) రాణి కాలువను కాపాడాలని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ అన్నారు. శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయంలోని ఎఒ రామలక్ష్మమ్మకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోరగుడి గ్రామ పంచాయతీ నందు శ్రీరాములపేట దగ్గర ఉన్న ఎర్ర నీటి (రాణి కాలువ) ఆక్రమణలు గురైందని తెలిపారు. గతంలో నీటి కాలువ వెడల్పు చాలా విశాలంగా ఉండేదని, ఇది రాను రాను కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిందని వాపోయారు. వర్షాలు ఎక్కువ కురిసినప్పుడు వర్షపు నీరు, అలాగే స్థానిక ప్రజలు రోజువారి అవసరాలకు వాడే నీరు అంతా కాలువలో చేరి ఆ నీరు అంతా దొమ్మర నంద్యాల ఏటిలోకి చేరి అక్కడ ఇంకిపోయేదని, ఇప్పుడు ఆ కాలువ కబ్జాకు గురి కావడం ఆకాలువలో ముందర పొదలు పెరిగి, జమ్మూ పెరిగి పోవడం నీరు బయటకు వెళ్లకుండా చుట్టుపక్కల ఉన్నటువంటి నివాస ప్రాంతాలకు దుర్వాసన వెదజల్లుతోందని చెప్పారు. ఆక్రమణలను చొరవ తీసుకుని ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ వినయ్ కుమార్, సిఐటియు నాయకులు దివాకర్, కమాల్ బాషా పాల్గొన్నారు.

ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్‌గా సుంకర నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ముదిరాజ్ (ముత్తరాసు) సాధికార సమితి కమిటీ కన్వీనర్‌గా జమ్మలమడుగు నియోజకవర్గం ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన సుంకర నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. ఆ మేరకు పార్టీ అధిష్టానం నుంచి శుక్రవారం నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు. కన్వీనర్‌తో పాటు 15 మంది సభ్యులతో కూడిన ముదిరాజ్ సాధికార సమితి కమిటీని టిడిపి నియమించిందని తెలిపారు. సభ్యులుగా కడప పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఎన్నిక చేసినట్లు పేర్కొన్నారు. కమిటీ కన్వీనర్‌గా తనను ఎన్నుకున్నందుకు కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపికి సైనికుడిలా పనిచేసి పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

వైసిపి కరపత్రాలు అందజేస్తున్నఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని ఐదవ కౌన్సిల్ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి ఐదేళ్లుగా ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రభుత్వం అని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో దాదాపుగా నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా, జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఆదర్శనీయం

చక్రాయపేట : ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైందని మండల విద్యాశాఖ అధికారులు జాఫర్ సాదిక్, రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర వీరభద్ర స్వామి దేవస్థానం కల్యాణ మండపంలో ఉద్యోగ విరమణ పొందిన బొజ్జ రంగారెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి ఉన్నతమైన వ్యక్తిత్వం, పని పట్ల నిబద్ధత కలిగినవారని ప్రశంసించారు. మండలంలో 33 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ వృత్తి కొనసాగించారని సామాజిక సేవలోనూ ముందున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబి మండల సమన్వయకర్త ఓబుల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాధవి బాలకృష్ణ, ఆపాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయ ప్రసాదు, ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ మోపురి రామాంజనేయరెడ్డి, మానవతా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ కర్నాటి హరినాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు మాజీ వైస్ చైర్మన్ ఈశ్వరయ్య, రామకృష్ణ, ఇందుకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

ముద్దనూరు : జమ్మలమడుగు టిడిపి కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో ముద్దనూరు మండలంలోని కొలవలి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం టిడిపిలో చేరాయి. పార్టీలో చేరినవారు వేణుగోపాల్, సాయి, కొండయ్య, సంజీవ్, పెద్ద కొండయ్య, శీను,సాయి, వెంకటకృష్ణయ్య,వెంకటసుబ్బయ్య, సుధాకర్,వెంకట రామయ్య, గంగయ్య, ప్రసాద్, దేవరాజు, ఆనందరావు, ముని కుమార్, ధనుంజయుడు, వీర బ్రహ్మం, రాజా, జనార్ధన్ చెందిన మరి కొన్ని కుటుంబాల వారికి భూపేష్‌రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

కెఎల్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - కడప అర్బన్

కెఎల్‌ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో డిజిటల్ లిటరసీ 'డే'ను పురస్కరించుకుని శుక్రవారం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థినులు వివిధ రకాల చార్ట్స్ ప్రదర్శించారు. రోజుల్లో డిజిటల్ లిటరసీ ప్రాముఖ్యతను వివరించారు. ఒక రోబోట్‌ను తయారు చేశారు. తర్వాత డిజిటల్ లావాదేవీలు, అందులో జరిగే మోసాలను ఎలా అధిగమించాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. రత్నమ్మ, ఎఐఎంఎల్ విభాగాధిపతి బి.మహేష్ నాయక్, విద్యార్థినులు పాల్గొన్నారు.

రోబోట్‌తో కెఎల్‌ఎం ఇంజినీరింగ్ విద్యార్థులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని జువారి సిమెంట్ (హైడెల్ బర్గ్) పరిశ్రమలో మైనింగ్ కారణంగా స్థానిక వలసపల్లి తుమ్మలపల్లి గ్రామాల రైతులు నష్టపోతున్నారని, వారిని ప్రభుత్వం, యాజమాన్యం ఆదుకోవాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం వలసపల్లి, తుమ్మలపల్లి గ్రామాలలోని చీని పంట, మెట్ట భూములలోని పంటలను రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జువారి సిమెంట్ కర్మాగారంలోని మైనింగ్ కారణంగా వలసపల్లి తుమ్మలపల్లి గ్రామాలలోని చీనిచెట్లు దుమ్ము ఎర్రడి చెట్ల ఎదుగుదల కాకుండా నాశనం చేస్తోందని అన్నారు. దీని కారణంగా చిన్నచిన్న పిందెల సమయంలోనే రాలిపోతున్నాయి అన్నారు. వలసపల్లి తుమ్మలపల్లి గ్రామాల్లో దుమ్ము కారణంగా సుమారు 120 ఎకరాల్లో చీని చెట్లు, 200 ఎకరాల మెట్ట భూముల్లోని పంట పొలాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. అధికారులు కానీ, నాయకులు కానీ పంట పొలాల వైపు చూసే పరిస్థితి కూడా లేదని అన్నారు. పరిశ్రమ నుంచి కాలుష్యం రాకుండా, అది ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై ఉందని, కాని ఇక్కడ ఆ పరిస్థితి లేదని అన్నారు. పొల్యూషన్ బోర్డ్ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులను జువారి కారణంగా నష్టపోతున్న పంట పొలాల వద్దకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యం రైతులను ఆదుకోవాలని, లేదంటే రైతులతో కలిసి పరిశ్రమను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, ఉపాధ్యక్షులు జి. చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, రైతులు సుదర్శన్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - వేంపల్లె

జగనన్న సురక్ష ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపిడిఒ సంపతి దివిజా అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2 సందర్భంగా శుక్రవారం స్థానిక 7వ గ్రామ సచివాలయంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య కిట్లును ఎంపిడిఒ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా రోగాలతో బాధపడే రోగులకు స్పెషలిస్ట్ వైద్యుల చేత వైద్య పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు చాలా ఉపయోగ పడుతుందని చెప్పారు. రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు కూడాపంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే రోగులు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను పరిశీలించి వైద్యం కోసం వచ్చిన ప్రజలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. శిబిరానికి వచ్చిన వారికి బిపి, షుగర్ లాంటి పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మిగాయిత్రీ, ఎంపిటిసి భారతి, వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు, గణేష్, సచివాలయ కన్వీనర్ ముత్యాల రమేష్ బాబు, ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ ఉపాధ్యాయరాలు సరస్వతి, సచివాలయ కార్యదర్శి ప్రసాద్, వైద్యురాలు స్వాతి సాయి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలింటీర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **చాపాడు :** ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించేందుకు జగనన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని డిప్యూటీ డిఎంహెచ్ఒ మల్లేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మడూరు గ్రామంలో మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కంటి వైద్యులు కెజె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఒ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు, అద్దాల అందజేస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కావ్య మాధురి, పంచాయతీ కార్యదర్శి బాగ్యలక్ష్మి ,పిహెచ్ ఎన్ సుకన్య, ఎంపిహెచ్ఒలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సృజనాత్మక శక్తిని వెలికితీయాలి : పిఒ

ప్రజాశక్తి- సిద్ధవటం

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకశక్తిని వెలికితీయడమే ధ్యేయంగా పని చేయాలని సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని శ్రీ నలంద హై స్కూల్‌లో ఘనంగా విద్య - వైజ్ఞానిక సంబరాలు నిర్వహించారు. ఇందులో 26 అంశాలు 217 నమూనాలతో విద్యార్థులు ప్రదర్శన శ్రీ నలందహై స్కూల్ కరస్పాండెంట్ బాలగాని వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా నాలుగు విషయాలు పైన విద్యార్థులు ప్రదర్శన నమూనాలను తయారుచేశారు. ఇందులో ముఖ్యంగా శారీరక వ్యవస్థ, అంతరిక్ష యానం, భౌతిక శాస్త్ర ధర్మాలు, ఆంధ్ర రాష్ట్ర నైసర్గిక స్వరూపాలు పైన చక్కటి ప్రదర్శనలు చేశారు. అంబవరం ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ నలంద హై స్కూల్ ఉపాధ్యాయులు, అక్షర పాఠశాల కరస్పాండెంట్ బాబు స్థానిక మెడికల్ ఆఫీసం, ఎపిజిబి మేనేజర్ పాల్గొన్నారు.

విస్తృతంగా ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- చక్రాయపేట

స్థానిక మండల కేంద్రంలోని ఉప్పల వారి పల్లి మెయిన్ రోడ్డు, వీరనారాయణ పల్లె, ఎర్ర బొమ్మన పల్లె పంచాయతీలోని, జగన్ కాలనీ, తక్కల్లపల్లె గ్రామాలలో మండల ఇన్‌ఛార్జి వై.ఎస్. కొండారెడ్డి, సమన్వయకర్త ఓబుల్‌రెడ్డి శుక్రవారం విస్తృతంగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ముఖ్యంగా జగనన్న అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, వైఎస్ఆర్ రైతు భరోసా, వైఎస్ఆర్ ఆసరా, వైయస్సార్ సున్నా వడ్డీ తదితర నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పతకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పులివెందుల : పరిసరాలను శుభ్రం చేస్తున్న చైర్మన్లు

పరిశుభ్రతను పాటిద్దాం

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉందామని మున్సిపల్ చైర్మన్ వి. వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 50 మంది వాలింటరీలతో కలిసి శుక్రవారం మున్సిపల్టీ పరిధిలోని 4వ వార్డులో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గోటూరు చిన్నప్ప, హఫీజ్, పార్నపల్లి కిశోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంప్ వల్ల విద్యార్థులు మంచి విలువలు, సత్ప్రవర్తన ,దేశభక్తి అలవాటు అవుతాయని చెప్పారు. పరిసరాల శుభ్రత ప్రభావం ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్లాస్టిక్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పిఆర్ఒ పి. సి .బాలనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కె. విజయలక్ష్మి పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)** :మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో మొదటి రోజు శుక్రవారం పెద్ద శెట్టిపల్లి గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని ప్లాస్టిక్, హానికర వ్యర్థాలను సేకరించి వాటిని పంచాయితీలోని క్లీనింగ్ విభాగానికి అందజే శారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ లక్ష్మిరెడ్డి విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కళాశాల ప్రెసిడెంటు జి. సుదర్శనరెడ్డి మాట్లాడుతూ గ్రామం మొత్తం శుభ్రం చేయడంలో విద్యార్థులు కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు కె. నాగరాజ, ఎస్.పి. యాసిస్ , ఓబులరెడ్డి అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు రోజులు రైల్వే గేటు మూసివేత

ముద్దనూరు : స్థానిక రైల్వే గేటును మరమ్మతులు కారణంగా నాలుగు రోజుల పాటు మూసి వేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈనెల 2 నుండి 5వ తేది సాయంత్రం వరకు గేటు మూసి వేస్తారన్నారు. సర్పంచ్, పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులకు సమాచారం అందజేసినట్లు చెప్పారు. ముద్దనూరు నుంచి జమ్మలమడుగు వెళ్లే వాహ నాలు, వాహన దారులు, ప్రయాణికులు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు సాగించాలని కోరారు. ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలని కోరారు.

ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలి

వేంపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని ఆదరించాలని టిడిపి పు లివెందుల అసె ంబ్లీ అభ్యర్థి బిటెక్ రవి

మహిళలను ఓటు వేయాలని అడుగుతున్న బి.టెక్ రవి

అన్నారు. శుక్రవారం వేం పల్లెలోని బిడ్డాల మిట్ట, ఆర్ఎంఒ వీధి ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ.. భవి ష్యత్‌కు గ్యారంటీ అనే కార్య క్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన సతీమణి లతారెడ్డి ఇంటింటికి తిరిగి టిడిపి పార్టీ అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియ జేశారు. ఓం శాంతి వీధిలో నివాసం ఉన్న బాబావలి, జిలాన్‌బాషతో పాటు 10 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం నాయీ బ్రహ్మణ సంక్షేమంకు చెందిన కర పత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో మండల పరిశీ లకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జయచంద్రారెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, డివి సుబ్బారెడ్డి, కడప పార్లమెంటు ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, పీరా సాహెబ్, వీరభద్ర, మహమ్మద్, మల్లికార్జున, కత్తులూరు నాగ సుబ్బయ్య, మడక శ్రీనివాసులు, వేమ కుమార్, జబిబుల్లా రామాంజనేయురెడ్డి, గోగుల మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి శివ, నాయీ బ్రహ్మణ సాధికార కడప పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు గజ్జల గొవిందుతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** పేదలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రూరల్ పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ పాత అమృత నగర్ లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్.ఎం.పి ప్రసాద్,పాల సుబ్బారాయుడు, బాబా ఫక్రుద్దీన్, రమణారెడ్డి, మారుతీ, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ రెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్రా బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ ,వ గాజీ రాజుపాలెం సర్పంచ్ సానా వెంకటసుబ్బారెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, టిఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, 37 వార్డు ఇన్‌ఛార్జి పొట్టిపాటి గంగాధర్, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి, బండారు గురప్ప, చౌటపల్లి శివ నరసింహులు, 33 వార్డు ఇన్‌ఛార్జి ఉస్మాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** టిడిపి విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి సతీమణి జ్యోతి అన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని 20వ కౌన్సిల్ వార్డు రానివణంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి వెంకట శివారెడ్డి, మస్తాన్, సలీం, హాజీ, గంగిరెడ్డి, రియాజ్, ఖాదర్ బాషా, జనసేన జగదీష్ టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ రామాలయం
సోమాపురం (గ్రా), చాపాడు (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/300/2023 Dt: 23.02.2024
దేవాలయ నిర్మాణము పూర్తి చేయుటకు కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

ధర్నా చేస్తున్న అమృతనగర్ వాసులు

మౌలిక వసతులు కల్పించేంత వరకూ ఆందోళన : సిపిఎం

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

అమృత నగర్ వాసులు మౌలిక వసతులు కోసం సిపిఎం ఆధ్వర్యంలోచేపట్టిన ధర్నా 36వ రోజుకు చేరుకుంది. అధికారులు అమృత నగర్‌లో లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించేంతవరకు ధర్నా విరమించేది లేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సత్య నారాయణ మాట్లాడుతూ గతంలో అధికారులు పట్టాలిచ్చారు కానీ మౌలిక వసతులైన మంచినీరు, కరెంటు, రోడ్లు, వేయకుండా పేద ప్రజల జీవితాలతో ఆటాడుకుంటున్నారన్నారు. మౌలిక వసతులు కల్పించకపోతే లబ్ధిదారులు ఎలా నిర్మాణాలు చేపడతారని అధికారులను ప్రశ్నించారు. 36 రోజులుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తుంటే అధికారులకు, పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. లక్షలు ఖర్చుపెట్టి నిర్మాణాలు చేపడితే అవి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. దొంగ పట్టాలు సృష్టించిన వారితో మరో పక్క భయంగా ఉందన్నారు. లబ్ధిదారులకు తెలియకుండా దొంగ పట్టాలు సృష్టించి అమాయక ప్రజల దగ్గర నుంచి డబ్బులు తీసుకుని వారికి అప్పచెబుతున్నారన్నారు. నిజమైన లబ్ధిదారులు మౌలిక వసతులు లేకపోవడంతో అక్కడ బేస్ మాటనికి ఇది మాది వేరేవాళ్లు వచ్చి అంటున్నారన్నారు. అటువంటి దొంగలపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆందోళనలో హరి, వెంకటేశు , నరసింహారెడ్డి, శంకర్రావు, హసీనా, నరసింహ, గోవిందమ్మ, శంషాద్, షకీలా, పుష్పలత, సరస్వతి, సుబ్బమ్మ, జయమ్మ, ప్యారి స్థలాలు తీసుకున్న లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-బి.కోడూరు

మండలంలోని పది పంచాయతీలలో ఈనెల 3న నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి 23 బూత్‌లకు సుమారు 3400 పల్స్ పోలియో టీకా మందును సిద్ధం చేశామని స్థానిక పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఉదయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఉచితంగా పల్స్ పోలియో చుక్కల మందును వేస్తామని తెలిపారు. ప్రతి బూత్‌లో అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొంటారన్నారు.

ఎంపిడిఒగా జాషువ బాధ్యతలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల నూతన ఎంపిడిఒగాఎ.జాషువ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రానున్న సర్వత్రిక ఎన్నికల దృష్ట్యా బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో విధులు నిర్వర్తిస్తున్న జాషువ ఎర్రగుంట్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుఊత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఎర్రగుంట్ల మండల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు జాషువకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రూరల్ పరిధిలోని ములవారిపల్లి అంగన్వాడీ టీచర్ సుహాసిని శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, అంగన్వాడి ప్రొద్దుటూరు యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, సిఐటి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుహాసిని కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని, అంత్యక్రియలకు రూ.20 వేలు వెంటనే ఐసిడిఎస్ అధికారులు ఇవ్వాలని కోరారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న అంగన్వాడీ నాయకులు

IN THE HON'BLE COURT OF PRINICPAL SENIOR CIVIL JUDGE: KADAPA
I.P. No. 65/2023

Noone Shantan Kumar, S/o: N. Anjaneyulu, aged about 35 years, Hindu, Door No. 14/459, Sangam peta Kadapa. **...Petitioner**

And

1. M. Chakri, S/o: Late M. Ramana, aged about 30 years, Hindu, Business, Door No.109, Patha Rayachoti, Near Patha Sivalayam, Rayachoti, Annamaya District.
2. Pullasetty Siva, S/o: Pulla Setty Obulesu, aged about 35 years, Hindu, Labour, Door No. 6/22, Pothukuri Palli, Masapeta, Rayachoti.
3. Mekinti Saraswathi, W/o: Late Mekinti Anand, aged about 53 years, Hindu, Worker, Door No. 4/127, Karnam Veedhi, Masapeta, Rayachoti, Anamaya District.
4. Gandolla Hari Hara Teja, S/o: Gandolla Subramanyam, aged about 26 years, Hindu, Photographer, Door No. 11/493, Muthayala Ramaiah Street, Kadapa.
5. Javaji Nirmala, D/o: Late Chinna Reddaiah, aged about 45 years, Agriculturist, Diguvagutta Veedhi, Javajiveeru Palli, Chakibanda village, Rayachoti, Anamaya District.
6. Mekinti Nagendra Prasad, S/o: Mekinti Sreenivasulu, aged about 37 years, Worker, Door No. 4/124, Karnam Veedhi, Masapeta, Rayachoti, Annamaya District.
7. Veerabali Kodanda, S/o: Veerabali Anjaneyulu, aged about 45 years, Hindu, Compounder, Door No. 5/69, Noone vari Veedhi, Masapeta, Rayachoti.
8. Vasa Bhadri, S/o: Vasa Ram Murthy, aged about 60 years, Hindu, Manson, Door No. 2/21-1, Veerabali Road, Masapeta, Rayachoti.
9. Sagabala Palakonda, S/o: Sagabala Kondaiah, aged about 39 years, Hindu, Worker, Door No. 4/105, Karnam Veedhi, Masapeta, Rayachoti.
10. Vasa Chandra, S/o: Vasa Ram Murthy, aged about 60 years, Hindu, Manson, Door No. 2/21-2, Veerabali Road, Masapeta, Rayachoti.
11. Noone Yugandar Kumar, S/o: Noone Adinarayana, aged about 45 years, Hindu, Business, Door No. 5/77, Noone Vari Veedhi, Masapeta, Rayachoti.
12. Kataka Sathish, aged about 35 years, Hindu, Photographer, Door No. 129, Yelakachettu Veedhi, Rayachoti, Annamaya District.
13. Yaddam Sathish, S/o: Late Yaddam Malikarjuna, aged about 35 years, Hindu, Software Engineer, Door No. 3/99, Masapeta, Rayachoti.
14. Avulakunta Ramana, S/o Avulakunta Venkatesh, aged 38 years, Hindu, Worker, Door No.5/71-1, Noone Veedhi, Masapeta, Rayachoti.
15. Madha Balaji, S/o: Mada Keshavaramaiah, aged about 45 years, Priest, Door No. 3/54, Venkateshwara Swamy Temple, Rayachoti.
16. Siva Pujari, aged about 37 years, Hindu, Priest, Veerabhadra Swamy Temple, Market Area, Rayachoti, Annamaya District.
17. Mandla Lokesh, S/o: Yandla Ramachandraiah, aged about 40 years, Proprietor of Boutique, Hindu, Door No. 4/90-A, Masapeta, Rayachoti.
18. Duddimani Siva, aged about 42 years, Hindu, Business, Door No. 52/37, Sivalayam street, Patha Rayachoti, Annamaya District.
19. Vasa Naveen, S/o: Vasa Adi Narayana, aged about 39 years, Hindu, LIC Agent, Door No. 4/61, 4/62, Venkateswara Swamy Temple, Rayachoti, Annamaya District.
20. Dandu Raghu, aged about 30 years, Hindu, Software Engineer, Katayakunta veedhi, Rayachoti, Annamaya District.
21. Mekinti Rama, S/o: Mokenti JayaRamaiah, aged about 58 years, Hindu, Chits Business, Door No. 39/152, Check-Post, Rayachoti, Annamaya District.
22. Kavali Nagaraju, S/o: Kavali Chinna Reddaiah, aged about 42 years, Hindu, Agriculturist, Ammavardhana Palli, Chakibanda Village, Rayachoti.
23. Nune Chandra Sekhar, S/o: Nune Venkata Ramana, aged about 42 years, Hindu, Business, Door No.5/79, Nune Street, Masapet, Rayachoti.
24. Regumadugu Devanand, S/o: Regumadugu Lakshmi Narasimhulu, aged about 26 years, Hindu, Private Employee, Door No. 14/73, Pedda Besta Street, Kadapa.
25. Chennaiah Gari Madhava, S/o: C. Sreenivasulu, aged about 27 years, Hindu, Employee, Door No. 1/393-4-A, Ashok nagar, Chinna Chowk, Kadapa.
26. Poli Jagadish Kumar, S/o: Poli Nagaraju, aged about 26 years, Hindu, employee, Sunnapurallamitta, D.No.16/192, Masapeta, Kadapa..

...Respondents

GENERAL NOTICE TO RESPONDENTS

Please take notice that the petitioner filed insolvency petition No. 65/2023 to declare him as insolvent before the Hon'ble Principal Senior Civil Judge Court, Kadapa against the aforesaid respondents. The said case is posted to 13.03.2024 at 10:30 A.M. The above respondents may appear before the Court either personally or through Advocate failing which the matter will be decided ex-parte.

//By Order of the Hon'ble Court//
SHAIK SHABBEER HUSSAIN, SHAIK YAZDANI BASHA, POLI SIVA KRISHNA
Advocates for Petitioner,
KADAPA.